# Goldmedal Electricals to set up ₹ 125-cr plant in Hyderabad.

## Coverage: : **Nava Telangana**

*Date : August 09th, 2019*

# తెలంగాణలో ఫ్యాన్ల తయారీ ప్లాంట్

- **రూ.125 కోట్లతో ఏర్పాటు: గోల్డ్‌మెడల్**




నవతెలంగాణ, వాణిజ్య విభాగం: ప్రముఖ ఎలక్ట్రిక్ ఉత్పత్తుల తయారీ సంస్థ గోల్డ్ మెడల్ తెలంగాణలో త్వరలో ఫ్యాన్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. దాదాపు రూ.125 కోట్ల పెట్టుబడి వ్యయంతో దాదాపు రెండెకరాల విస్తీర్ణంలో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్టుగా సంస్థ డైరెక్టర్ కిషన్ జైన్ వివరించారు. ఏడాదికి పది లక్షల ఫ్యాన్లను తయారు చేసే లక్ష్యంతో అన్ని అధునాతన హంగులతో దీనిని ఏర్పాటు చేస్తున్నట్టుగా ఆయన వివరించారు. బేసిక్ ఫ్యాన్ నుంచి మొదలు కొన్ని ఐవోటీ ఆధారిత ఫ్యాన్లను ఇక్కడ తయారు చేయనున్నట్టుగా ఆయన వివరించారు. ఏడాది కాలంలోనే కొత్త ప్లాంట్ నుంచి ఉత్పత్తి మొదలయ్యేలా చర్యలు చేపడుతున్నట్టుగా ఆయన తెలిపారు. త్వరలోనే పబ్లిక్ ఇష్యూకు వచ్చే యోచనలో కంపెనీ ఉన్నట్టుగా ఆయన వివరించారు. కంపెనీకి ఇప్పటికే భారత్‌లో మొత్తం మూడు యూనిట్లు ఉన్నట్టుగా ఆయన వివరించారు. గడిచిన ఏడాది కాలంలో తమ సంస్థ 40 శాతానికి పైగా సీఏజీఆర్‌తో రూ.1400 కోట్ల మేర ఆదాయాన్ని ఆర్జించిందని ఆయన అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తాము రూ.2000 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్టుగా వివరించారు.

నవతెలంగాణ
Fri, 09 August 2019
epaper.navatelangana.com/c/